క్లుప్తంగా

నేటి నుంచి బ్రహ్మోత్సవాలు

నేలకొండపల్లి: స్థానిక శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ఈ నెల 16 నుంచి 25 వరకు స్వామి వారి ఆధ్యయన బ్రహ్మోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు దేవాలయం ఈవో పి.నారాయణచార్యులు, పూజారి తూపురాణి మధుసూదనాచార్యులు ఆదివారం తెలిపారు. స్థానిక దేవాలయంలో ఆవరణలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఉత్సవాల వివరాలను వెల్లడించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

దేవాలయానికి విరాళం



విరాళం అందజేస్తున్న దాతలు

ఖమ్మంఅర్బన్: నగరంలోని 4వ డివిజన్ కైకొండాయిగూడెం క్రాస్ రోడ్డు వద్ద నిర్మాణంలో ఉన్న శ్రీ అంకమ్మ శ్రీ మహాలక్ష్మమ్మ శ్రీ మద్దిరావమ్మ అమ్మవార్ల దేవాలయ నిర్మాణానికి సాయికృష్ణానగర్ చెందిన వీరమళ్ల మున్నయ్య – శ్రీదేవి దంపతులు, కుమారుడు జీవన్‌సాయి రూ.10,116లు విరాళంగా ఆదివారం అందించారు. ఈ సందర్భంగా దాతలకు కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

సభ్యత్వ కిట్ల పంపిణీ

ఖమ్మం రాపర్తినగర్: జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు పార్టీ కార్యకర్తల క్రియాశీల సభ్యత్వ కిట్లను ఆదివారం ఖమ్మంలో పార్టీ ఇన్‌చార్జ్ మిరియాల రామకృష్ణ పార్టీ కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేడబోయిన కార్తీక్ అధ్యక్షతన జరిగిన కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన సమావేశంలో రామకృష్ణ మాట్లాడుతూ... జనసేన సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ గెలుపుకోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాసంనేని అజయ్‌కృష్ణ, దేవేందర్, ఉత్తమ్ రాజు, హసీన, భోగా హరిప్రియ, విజయకుమారి, గంగాధర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దమ్మయాత్రకు స్వాగతం



యాత్రకు స్వాగతం పలుకుతున్న దృశ్యం

నేలకొండపల్లి: శబరిమలై నుంచి నాగపూర్ వరకు చేపట్టిన అశోక్–అంబేడ్కర్ దమ్మయాత్ర ఆదివారం మండలంలోని పైనంపల్లి వద్ద స్వాగతం పలికారు. సెప్టెంబర్ 30న శబరిమలైలో ప్రారంభమైన యాత్ర నేలకొండపల్లి బౌద్ధస్థూపం వద్ద ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ నెల 21న నాగపూర్‌లో దీక్షభూమిలో ప్రతిష్టించనున్న అశోకుడు కాంస్య విగ్రహాన్ని యాత్రలో ప్రదర్శన నిర్వహించారు. దమ్మ యాత్ర చారిత్రాత్మకమైన యాత్ర అన్నారు. ఈ కార్యక్రమంలో యాత్ర కమిటీ ప్రతినిధులు జీ.పరంధాములు, బీ.అంబేడ్కర్, బసవయ్య, సురేందర్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	స్కంద
వినోద	చిన్నా
సాయిరాం	యూనివర్సిటీ, రతినిర్వేదం
ఆదిత్య	మ్యాడ్
శ్రీనివాస	చంద్రముఖి 2
సుందర్	మిస్టరీ

- ఖమ్మం గాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	20	బచ్చలికూర	2
వంకాయ	36		10
బెండకాయ	16	పాలకూర	3
పచ్చిమిర్చి	46		20
కాకర	40	చుక్కకూర	3
బోడ కాకర	80		20
బీర	26	తోటకూర	3
దొండ	24		20
పొట్లకాయ	36	గోంగూర	2
చిక్కుడు	90		10
గోరుచిక్కుడు	30	మెంతికూర	3
క్యాబేజీ	20		10
క్యాలీఫ్లవర్	45	కొత్తిమీర	1
ఆలుగడ్డ	28		20
చామగడ్డ	46	పుదీన	1
క్యారెట్	46		20
క్యాప్సికం	60	-ఖమ్మం వ్యవసాయం	

భారంగా పర్యవేక్షణ..!

అప్పు చేసి కలెక్టరేట్ ప్రధాన రోడ్డు డివైడర్ మొక్కల సంరక్షణ

- ప్రతీ నెల రూ.4 లక్షలకు పైగా ఉంటేనే ముందుకు
- సిబ్బంది కొరతతో తప్పని తిప్పలు



మొక్కల సంరక్షణ పనులు చేస్తున్న పంచాయతీ సిబ్బంది

రఘునాథపాలెం: మండలంలోని వీవీపాలెంకు కలెక్టరేట్ సముదాయం వచ్చిందన్న సంతోషం కంటే పనిభారంతో ఆర్థికపరమైన సమస్యలతో పంచాయతీలో పర్యవేక్షణ మించిన భారంగా మారిందని వాపోతున్నారు. పేరుకే పంచాయతీగా పనిమాత్రం చిన్నపాటి మున్సిపాలిటీ తరహాలో పనులు చేయాల్సి వస్తోందని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీధులు, డ్రెయినేజీలు శుభ్రం చేయడం, పల్లెపకృతి వనం, బృహత్తర పకృతివనం, శ్మశానవాటిక, పారిశుధ్య చర్యలు, పంచాయతీలో, కలెక్టరేట్‌లో ప్రధాన రోడ్డు రెండు కిలోమీటర్లు పైగా డివైడర్లలో మొక్కల సంరక్షణ పనులు చేయాలంటే కనీసం 20 మంది కార్మికులు ఉండాలి కేవలం 8 మందితో ఈ పనులు చేమడం తలకు మించి భారంగా మారింది. పని ఒత్తిడితో వచ్చే వారు కూడా రకరకాల సమస్యలతో పనులకు రాకపోవడంతో నరకయాతన పడుతున్నట్లు పాలకులు, అధికారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఆర్థికంగా భారమే...

ప్రతీ నెల విద్యుత్ బిల్లుల కోసం రూ.2లక్షల నుండి 2.5 లక్షలు వరకు, సిబ్బంది జీతాలు సుమారుగా రూ.80 వేలు, ట్రాక్టర్ డీజిల్ కోసం సుమారు రూ.20 వేలు, ఇతరత్రా ఖర్చులుగా మరో రూ.50 వేలు వరకు ఖర్చు పెరగడంతో అంత మేర ఆదాయం లేక పోవడంతో ఇబ్బంది పడుతున్నారు. కొంతమేర కార్పొరేషన్ నుండి బిల్లులు ఇప్పించుతామని ఉన్నతాధికారుల సూచనల మేరకు సుడా పరిధికి పంచాయతీ నుండి సుమారు రూ.70 వేలపైగా బిల్లు పంపితే అక్కడ నుండి మంజూరి రాలేదని తెలిసింది. నిత్యం కలెక్టరేట్‌లో 5 ఎకరాల్లో ప్రకృతివనం, పంచాయతీలో మరో 5 ఎకరాలు, వెంచర్లలో గ్రీన్‌బెల్ట్ స్థలాల్లో నాటించిన మొక్కలు, శ్మశానవాటికలో మొక్కలు నీరు పోయడం, సంరక్షణ చర్యలు తీసుకోవడం ఇబ్బందిగా మారింది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు భారం తగ్గించాలని లేకుంటే దానికి అవసరమైన కార్మికులను కేటాయించి నిధులు కేటాయించితే పంచాయతీ భారం లేకుండా ముందుకు సాగే అవకాశం ఉంటుందని పాలకులు చెపుతున్నారు.



పారిశుద్ధ్య పనులు చేస్తున్న సిబ్బంది

గ్రామీణ వైద్యులను ఆదుకోవాలి



మాట్లాడుతున్న నాగేశ్వరరావు

ఖమ్మంరూరల్: గ్రామీణ వైద్యులు చేస్తున్న సేవలకు గుర్తింపు ఇచ్చి ప్రభుత్వాలు ఆదుకోవాలని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పిట్టల నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం మండలంలోని రెడ్డిపల్లిలో జరిగిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రేయింబవళ్లు మారుమూల ప్రాంతాల్లో ప్రజలకు వైద్య సేవలు అందజేస్తున్న గ్రామీణ వైద్యులకు పాలకులు అన్ని విధాలుగా సహాయ సాకారాలు అందించాలన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా గ్రామీణ వైద్యులు ఎప్పటికప్పుడు మెరుగైన శిక్షణను తీసుకొని వృత్తి నైపుణ్యం పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మండలాధ్యక్షుడు పిడియాల భాస్కర్‌రావు, పిట్టల శ్రీకాంత్, పి.తిరుపతయ్య, బి.నాగేశ్వరరావు, ఏ. వెంకటాచారి, రామయ్య, శ్రీనివాసచారి, వెంకటేశ్వర్లు, కరీం, సిద్ధార్థ, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇల్లెందులో హరిప్రియ గెలుపు తథ్యం

కామేపల్లి: ఇల్లెందు ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియానాయక్ గెలుపు తథ్యమని బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు ధనియాకుల హనుమంతరావు అన్నారు. ఆదివారం సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ఇల్లెందు బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థిగా హరిప్రియానాయక్ బీ ఫాం అందుకున్న అనంతరం హైదారాబాద్‌లో ఎమ్మెల్యేను ఆయన కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి,సంక్షేమ పథకాలే బీఆర్‌ఎస్‌కు శ్రీరామరక్ష అని అన్నారు. ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంగిడి సర్పంచ్ మంగీలాల్, గ్రామశాఖ అధ్యక్షుడు వీరు నాయక్, భాస్కర్, ఈర్లపూడి ఎంపీటీసీ జానా, గ్రామశాఖ అధ్యక్షుడు మదన్, మాజీ సర్పంచ్ రామకోటి, జరపల చిన్న తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబితా, డోర్ పోస్టర్లు పంపిణీ



పోస్టర్లు పంపిణీ చేస్తున్న నాయకులు

రఘునాథపాలెం: మండలంలోని పంగిడి, ఈర్లపూడి పూర్వ పంచాయతీలో అన్ని గ్రామ పంచాయతీలకు బీఆర్‌ఎస్ నాయకులు ఆదివారం ఓటర్ లిస్టులు, డోర్ పోస్టర్లను బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు అజ్మీరా వీరునాయ్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. అభివృద్ధిని దృష్టిలో పెట్టకుని బీఆర్‌ఎస్‌ను

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న దయాకర్‌రెడ్డి

ఖమ్మంవన్‌టౌన్/కూసుమంచి: కూసుమంచి మండలంలోని పెరికసింగారం గ్రామానికి చెందిన పలువురు ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఖమ్మంలోని పొంగులేటి క్యాంపు కార్యాలయంలో వారికి జిల్లా నాయకురాలు మద్దినేని బేబీ స్వర్ణకుమారి, క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్‌తో సంక్షేమం సాధ్యమన్నారు. మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావుతో పాటు బొక్కా ఇంద్రారెడ్డి, పెదవీటి లక్ష్మారెడ్డి, బైరిశెట్టి శ్రీనివాసరావు, కందునూరి మల్లేశ్వరరావు, లక్ష్మీనారాయణ, చిమ్మట నర్సయ్య, శ్రీను, గురునాథం, వీరాబాబు తదితరులు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

టోమిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులకు దరఖాస్తులు

ఖమ్మంవైద్యవిభాగం: సీఎస్‌సీ హెల్త్‌కేర్ అండ్ వెల్‌నెస్ సెంటర్స్ ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాలో పనిచేసేందుకు ప్లేబో టోమిస్ట్, సీనియర్ ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఖమ్మం జిల్లా కో ఆర్డినేటర్ తేజావత్ ప్రవీణ్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 17న ఖమ్మంలోని రాపర్తినగర్‌లో సీఎస్‌సీ సెంటర్‌లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జరిగే ఇంటర్వ్యూల్లో పాల్గొనాలని కోరారు.

అబ్దుల్ కలాంకు నివాళి



నివాళులర్పిస్తున్న షేక్ మక్బూల్

ఖమ్మంమయూరిసెంటర్: మాజీ రాష్ట్రపతి, భారతరత్న ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా 23వ డివిజన్‌లో ఆయన విగ్రహానికి స్థానిక కార్పొరేటర్ షేక్ మక్బూల్ ఆదివారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. అబ్దుల్ కలాం దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానికులు జీవీవీఎల్ నర్సింహారావు, సలీమ్, లాలా, అజ్జు, ముజ్జుబాయ్, కరీముల్లా, మొహమ్మద్ అలీ, జాఖీర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌ను ఆదరించండి



ప్రచారం చేస్తున్న పువ్వాడ వసంతలక్ష్మి

ఖమ్మంమయూరిసెంటర్: గతంతో పోలిస్తే ఖమ్మం నగరం చాలా అభివృద్ధి చెందిందని, నగర అభివృద్ధికి మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఎంతో కృషి చేశారని మంత్రి పువ్వాడ సతీమణి పువ్వాడ వసంతలక్ష్మీ అన్నారు. ఆదివారం నగరంలోని 56వ డివిజన్ విజయనగర్ కాలనీ శ్రీ షిరిడి సాయిబాబా ఆలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించి ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పైడపల్లి రోహిణి సత్యనారాయణ, మోతారపు శ్రావణి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులు సత్తా చాటాలి

కూసుమంచి: వచ్చే ఎన్నికల్లో పాలేరు నియోజకవర్గంలోని గిరిజనులు తమ సత్తా చాటాలని గిరిజన నాయకుడు, లోక్యాతండా ఎంపీటీసీ జర్పుల బాలాజీ నాయక్ పిలుపునిచ్చారు. ఆదివారం మండలానికి చెందిన పలువురు గిరిజన ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులతో కూసుమంచి సమీపంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో అత్యధికంగా గిరిజన ఓటర్లు ఉన్నారని, వారికి ఏ ప్రభుత్వంలో కూడా సముచిత స్థానం లభించటం లేదన్నారు. గిరిజనుల ఓట్లతో గెలిచే వారు ఆ తరువాత వారిని చిన్నచూపు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్ కార్యక్రమాలపై చర్చించారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీ, నాయకులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ శ్రేణుల సంబురాలు



ఖమ్మంవైరారోడ్: బీఆర్‌ఎస్ కార్యాలయంలో సంబురాలు జరుపుకుంటున్న గులాబీ శ్రేణులు

ఖమ్మంవైరారోడ్: బీఆర్‌ఎస్ పార్టీ మేనిఫెస్టో ప్రకటనపై గులాబీ నేతలు హర్షాతిరేకలు వ్యక్తం చేశారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు తాత మధుసూదన్ ఆదేశాలతో బీఆర్‌ఎస్ జిల్లా కార్యాలయంలో ఘనంగా సంబురాలు నిర్వహించారు. సీఎం కేసీఆర్ అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకొని మేనిఫెస్టోను రూపొందించారని, ఇది ఎన్నికల్లో బీఆర్‌ఎస్ గెలుపుకు నాంది అని అన్నారు.

కూసుమంచి: సీఎం కేసీఆర్ ప్రజాకర్ష మేనిఫెస్టోను ప్రకటించిన సందర్భాన ఆదివారం కూసుమంచిలో బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు బాణాసంచాలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. సీఎం ప్రకటించిన మేనిఫెస్టో ప్రజలందరికీ ఆమోదయోగ్యంగా ఉందన్నారు.

కామేపల్లి: ఇల్లెందు బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థిగా బానోత్ హరిప్రియానాయక్‌కు బీఫాం ఇవ్వడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ సీఎం కేసీఆర్ చిత్రపటానికి బీఆర్‌ఎస్ మండల నాయకులు, కార్యకర్తలు పాలాభిషేకం చేశారు. మండల కేంద్రంలో పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆంతోటి అచ్చయ్య, వడియాల కృష్ణారెడ్డి, శ్రీనివాసరావు, బానోత్ శంకర్, ముత్యం రామకృష్ణ, వెంకటేశ్వర్లు, ఉప్పుగండ్ల వీరభద్రరావు, ఆదూరి ప్రసాద్ పాల్గొన్నారు.



కామేపల్లి: పాలాభిషేకం చేస్తున్న నాయకులు



కూసుమంచిలో..

శరన్నవరాత్రులు ప్రారంభం

- అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు, పూజలు
- ఆలయాలు, మండపాల్లో సందడి



కవిరాజ్‌నగర్‌లో పూజలు చేస్తున్న భక్తులు



గుట్టలో ఆదిలక్ష్మి అవతారంలో అమ్మవారు



శ్రీ వజ్రకవచం అవతారంలో..



కామేపల్లిలో..

ఖమ్మంగాంధీచౌక్/ కామేపల్లి: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. అమ్మవారి విగ్రహాలను మంగళ వాయిద్యాలు, మేళతాళాలు, కోలాటాలతో ఊరేగించి మండపాలకు ఆలయాలకు చేర్చారు. సృష్టికి మూలమైన అమ్మవారిని ఆకర్షణీయంగా అలంకరించిన ఆలయాల్లో, మండపాల్లో పూజలకు కొలువు తీర్చారు. నగరంలోని గుట్టలబజార్‌లో ఉన్న శ్రీ వాసవీ కన్యకాపరేశ్వరీ దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలను ప్రత్యేకంగా నిర్వహిస్తున్నారు. అమ్మ వారిని శ్రీ వజ్రకవచ అలంకరణ చేసి గోపూజతో ఆలయ కమిటీ చైర్మన్ మేళ్లచెరువు వెంకటేశ్వరరావు దంపతులు ఉత్సవాలను ప్రారంభించారు. శ్రీ స్తంభాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవాలయం, జమ్మి బండపై వివిధ ఆలయాల్లో, నగరంలోని పలు దేవాలయాల్లో వివిధ రూపాల్లో అలంకరణలు చేసి శరన్నవరాత్రి ఉత్సవాలను ప్రారంభించారు.

సీఎం ఆశీర్వాద సభాస్థలి పరిశీలన



స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఉపేందర్‌రెడ్డి

కూసుమంచి: ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈనెల 27న పాలేరు నియోజకవర్గంలో సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను నిర్వహించనుండగా మండలంలోని జీళ్లచెరువు గ్రామ సమీపంలో బహిరంగ సభ స్థలాన్ని ఆదివారం ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి పరిశీలించారు. సభా వేదిక, హెలిప్యాడ్, పార్కింగ్ స్థలాన్ని ఆయన పరిశీలన చేసి ఏర్పాట్లపై ఖమ్మం రూరల్ ఏసీపీ బస్వారెడ్డి, స్థానిక నాయకులతో చర్చించారు. సభకు వచ్చే వారికి ఇబ్బందులు లేకుండా ఉండేలా ఏర్పాట్లు చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని పలువురు ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్‌నాయకులు పాల్గొన్నారు.

పొంగులేటి గెలుపే లక్ష్యం

ఖమ్మంవన్‌టౌన్: పాత, కొత్త అనే బేధం లేకుండా నాయకులంతా పనిచేసి పాలేరులో పొంగులేటి శ్రీనివాసరెడ్డిని గెలిపించాలని కాంగ్రెస్ నాయకుడు పొంగులేటి ప్రసాదరెడ్డి అన్నారు. ఆదివారం నగరంలోని ఎస్ఆర్ కన్వెన్షన్‌లో ఖమ్మం రూరల్ మండల ముఖ్యనాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అధికార దాహంతో పాలకులు అరాచకం సృష్టిస్తున్నారన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అధికార పార్టీ నేతలు ఇతర పార్టీల వారిని అనేకరకాల ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబిస్వర్ణకుమారి, రూరల్ మండల అధ్యక్షుడు కల్లెం వెంకటరెడ్డి, బైరు హరినాథ్‌బాబు, మద్ది మల్లారెడ్డి, బండి జగదీష్, కన్నెటి వెంకటేశ్వర్లు, నాగండ్ల శ్రీనివాసరావు, సర్పంచ్‌లు గోనె భుజంగరెడ్డి, చావా శావరామకృష్ణ, పాండు, భోజ్యా, వెంకన్న, అంజయ్య, సుధాకర్, ఆరెంపుల రామయ్య, హరి, వెంకటరమణ పాల్గొన్నారు.



ఖమ్మంవన్‌టౌన్: మాట్లాడుతున్న ప్రసాదరెడ్డి

నేలకొండపల్లి: మండలంలోని ఆచార్లగూడెం, ఆరెగూడెంలో గడప, గడప కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ఆరు గ్యారంటీ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఆరు గ్యారంటీ పథకాలతో అందరికి లబ్ధిచేకూరుతుందన్నారు. ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కూసుమంచి: కూసుమంచి ఉన్నత పాఠశాల 1985–86 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు. 37 యేళ్ల తరువాత కలుసుకున్న వారు తమ ఆనందాన్ని పంచుకున్నారు. అప్పటి జ్ఞాపకాలు నెమరువేసుకున్నారు. ఈ సందర్భంగా నాటి వారి గురువులైన శ్రీరామారావు, విజయలక్ష్మీ, సత్తిరెడ్డి, బుచ్చిరెడ్డి తదితరులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రమణ, అర్వపల్లి వీరస్వామి, దుర్గయ్య,రాంబాబు, సుధాకర్, వెంకటేశ్వర్లు, రమేష్, వెంకన్న, భగవాన్, శ్రీనివాస్, వెంగళరావు, లత, రాధ, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

బతుకమ్మ అందరికీ స్ఫూర్తినివ్వాలి



ఖమ్మంఅర్బన్: మధురానగర్‌లోని సాయి మందిరంలో బతుకమ్మ సంబురాల్లో మహిళలు

ఖమ్మం మామిళ్లగూడెం: సామాజిక బహుజన బతుకమ్మలు అందరికీ స్ఫూర్తినివ్వాలని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక మహిళా కమిటీ జిల్లా కన్వీనర్ దేవి పిలుపునిచ్చారు. ఆదివారం సంఘ కార్యాలయంలో బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... తెలంగాణలో మహిళలపై అత్యాచారాలు, ఆత్మహత్యలు పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాగలక్ష్మి, లక్ష్మి, పావని, ఉష, సోని, నజీమా, సంధ్య, స్వప్న, సుభద్ర, కిరణ్మయి, కాంచన పాల్గొన్నారు.

ఖమ్మంఅర్బన్: రెండోరోజు బతుకమ్మ సంబరాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రధాన కూడళ్లలో, దేవాలయాల వద్ద బతుకమ్మలను ఆటాపాటలతోపాటు, కోలాటనృత్య ప్రదర్శనలతో సందడి చేశారు.



ఖమ్మం మామిళ్లగూడెం: ప్రజాసంఘాల ఐక్యవేదిక మహిళా కమిటీ ఆధ్వర్యంలో..



రఘునాథపాలెం మండలం చింతగుర్తిలో..